ఈ పరిస్థితిలో వెనుకటి తీర్మానాలవే పునరుద్ఘాటించినందువల్ల, లేనిపోని అశాంతిని రేకెత్తించడం మినహా వేరేమీ జరగదు. అయితే ఇతర పరిష్కార మార్గాలేమైనా అన్వేషించవచ్చుగాని అందుకు శ్రీ చాగ్లా చెప్పినట్లు ముందు ఉభయ దేశాలమధ్యా సత్సంబంధాలు ఏర్పడి మతసామరస్యం నెలకొనేందుకు అనువైనవర్యలు తీసుకోవాలి; రెండు సూటిమాటికి ఏదోచేస్తామన్న బెదరింపులను తావులేకుండా ఉభయ దేశాలు విస్మరించి చేసుకోవాలి. ఆతరువాత భూమిపై పాకిస్తాన్లుముఖాముఖ చర్చలకు ఉపక్రమిస్తే వాటిమధ్య విభేదాలు తప్పకుండా పరిష్కారమవుతాయి. క్రిందటిసారి జరిగిన చర్చలు విఫలమయ్యాయంటే, భారతదేశం ఎగుర్కొంటున్న వివర్ధశి అవకాశంగా మొత్తం కాశ్మీర్‌ను కాజేయాలని పాకిస్తాన్ దురాశకుపోవడమే ముఖ్య కారణం. న్యాయతఃగాని నైతికంగాగాని కాశ్మీర్‌పై తనకు హక్కులేదన్న సంగతి గ్రహించి, సామరస్య పంథాలో రాజకీయ పరిష్కారానికి పాకిస్తాన్ ఒప్పుకుంటే ఒప్పందం సాధ్యం కాకపోదు. ఇందుకు పాకిస్తాన్‌ను ఒప్పించడమే భద్రతామండలి చేయవలసినపని. వ్యర్థవాదాలతో ఏళ్ళతరబడి సమస్యను పోషించడం మంచిదికాదు.

అదనపు శిస్తు రద్దు

బంజరుభూముల పంపిణీ

ఈ రెండు కోర్కెలు నెరవేరేవరకు సత్యాగ్రహం: అఖిలపక్ష కార్యాచరణ సమితి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 6: తాము కోరిన రెండు కోర్కెలు సిద్ధించేంతవరకు రాష్ట్రవ్యాప్తంగా సత్యాగ్రహం జరపబోవటానికి కార్యాచరణసమితి నిశ్చయించుకున్నదని అఖిలపక్ష కార్యాచరణ సమితి ప్రకటించింది.

కార్యాచరణ సమితి ప్రకటనలో ఇలా ఉన్నది:

"సత్యాగ్రహం జాతీయ పునర్నిర్మాణాన్ని నిరోధిస్తుందని, అందువల్ల అది చేపట్టకూడదని మేము తరచుగా చూపటానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని కార్యాచరణసమితి ఖండించి గర్హిస్తున్నది. అదనపు భూ పన్ను పట్టం రద్దుచేయవలసి, బంజరు భూముల పంపిణీపై ఏర్పడిన అంతరాన్నిపోగొట్టాలి - ఈ రెండుకోర్కెలు ప్రభుత్వం అంగీకరించినవే. వాటిని సాధించటానికే ఈ సత్యాగ్రహం ఉద్దేశింపబడింది. ఈ రెండు కోర్కెలు వ్యవసాయాభివృద్ధికి, ఆర్థిక పునర్నిర్మాణానికి సాయపడతాయి. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు భూములన్నిటి పేరిటకు బంజరు భూములు పంపిణీని నిరాకరించే విధానం వలనేనే - వ్యవసాయాభివృద్ధి, ఆర్థిక పునర్నిర్మాణాలకు విఘాతాన్ని తెచ్చిపెడ్తున్నాయి.

"ఏదానికి భూమి శిస్తును రు 10.3 కోట్లనుండి 18 కోట్లకు పెంచటం వ్యవసాయాభివృద్ధికి మందా? జాతీయ పునర్నిర్మాణ పథకాలకు రైతులనుండి హృదయపూర్వక సహకారాన్ని సమీకరించటానికి పాయపడుతుందా?

"ఈ ఉద్యమం ఒక్క అదనపుభూమి శిస్తుచట్టం రద్దుకాటంకోసమే జరపడ్డదనుకున్నట్టు ప్రభుత్వం ప్రజలలో అపోహ కల్గించటానికి ప్రయత్నిస్తున్నది. బంజరు భూముల పంపిణీని కోరి మాదే సత్యాగ్రహం ప్రారంభింపబడింది. 20 లక్షల ఎకరాల బంజరుభూములను పంచిపెట్టామనీ, ఒక్క 15 లక్షల ఎకరాలు మాత్రమే మిగిలి ఉన్నాయనీ వాటినిజవాస్తవానికి ఉంచామని ప్రభుత్వం తెల్పుతున్నది. ఇది అపోహకు దారితీసే ప్రకటన, విధ్వంసప్రభుత్వ రికార్డులను చూస్తే ఇంకా సుమారు 50 లక్షల ఎకరాలు పంపిణీ చేయవలసి ఉన్నట్టు తెలుస్తున్నది. ఇందుకు ప్రభుత్వానికి ఏపిన ఖర్చుకాదు. పైగా భూమిశిస్తు మాత్రంగా అదనపు ఆదాయం వస్తుంది.

"ఈ రెండు కోర్కెలకు అంగీకరించేంతవరకు కార్యాచరణ సమితి రాష్ట్రవ్యాప్తంగా సత్యాగ్రహం పాగించటానికి నిశ్చయించుకున్నది.

నల్గొండ జిల్లాలో మూడుచోట్ల 'సత్యాగ్రహం'

నల్గొండ జిల్లాలో మూడుచోట్ల మాత్రమే 'సత్యాగ్రహం' ప్రారంభింపబడిందని నల్గొండ జిల్లాకలెక్టర్ శ్రీ కె. బి. లాల్ వెల్లడిచేశారు. ఆ మూడు స్థలాలు భోంగీర్, సూర్యాపేట, దేవరకొండ. అన్నిచోట్ల మొత్తం 43 మంది మాత్రమే సత్యాగ్రహంలో పాల్గొన్నారని ఆయన మధ్యాహ్నం వారు తెల్పారు.

సత్యాగ్రహం ప్రారంభమైన చోటికి వారు గమనించారు. సత్యాగ్రహుల పంట్ల నేడు కొద్దిగా లక్ష్యించని అధికారిత్వాన్ని వెల్లడించింది.

మెదక్ ఎన్నికలలోగల రష్య మిగతాచోట్ల సత్యాగ్రహం శాంతియుతంగా సాగింది. ఈ రెండుచోట్ల పోలీసులు సరుగా 15 మంది, 18 మందిని అరెస్టు చేశారు.

చిత్తూరుజిల్లాలో ఎక్కువగా లేదని కలెక్టరు వివరణ

చిత్తూరు ఫిబ్రవరి 6: చిత్తూరుజిల్లాలో అదనపు భూమిశిస్తుకు వ్యతిరేకంగా ఉద్యమం పెద్దగా లేదనీ, సత్యాగ్రహం చేస్తామంటూ ఎక్కడా తమకు ఇంతవరకు నోటీసు ఇవ్వలేదని కలెక్టరు శ్రీ కె. వి. అబ్బన్న చెప్పారు.

నిర్బంధ ఖర్చుల పద్దుల వివరాలు సమర్పించకంలో మాట్లాడుతూ, ఈ నెల 10 వ తేదీ తరువాత జిల్లాలో సత్యాగ్రహం ప్రారంభం కావచ్చునని తమకుతెలుస్తున్నదని కలెక్టరు అన్నారు. పట్టణ ప్రాంతాలలోని ఉద్యోగస్థులు తదితరులు చెప్పుచేతలకన్నా వ్యవసాయదారులు చెప్పుచే నమ్ముల తక్కువే అన్నారు. సెటిల్మెంట్ జరిగినట్లయితే, ఇప్పుడు చెప్పుచుండగల పన్నులు-ఈ పెంచిన పన్నులకంటే ఎన్నో రెట్లుగా ఉండేవన్నారు చిత్తూరు జిల్లాలో అదనపుశిస్తు ద్వారా రు 9 లక్షలు పేరించగలనని నమ్మినదని, పన్నులు విధించనిదే అభివృద్ధి కార్యకలాపాలు నిర్వహించడం సాధ్యపడదనీ, గుంటూరు విషయంలో ప్రజలు సహకరించాలని కోర్కెలు అన్నారు.

కాకినాడలో 2 పజట్టు సత్యాగ్రహం

(స్వకీయ విలేకరి)

కాకినాడ, ఫిబ్రవరి 7: రామచంద్రపురం రాయితా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ మంచిపల్లి కార్తుపరెడ్డి నాయకత్వాన రెండవజట్టు సత్యాగ్రహులు నిన్నమధ్యాహ్నంనుండి కలెక్టరు కార్యాలయం ముందు సత్యాగ్రహం చేస్తున్నారు.

సత్యాగ్రహం చేస్తున్నవారిలో సర్వశ్రీ అల్లూరి రామచంద్రరాజు (అమలాపురం), అల్లూరి నరసింహరాజు, డి. మునయ్య, దేవరకొండ నరసింహరావు (రాజోలు తాలూకా) గద్దె వున్నారు.

ఇంతకుముందు నినాదాలుచేస్తూ, పురవీధులగుండా ఊరేగింపుగా సత్యాగ్రహులు కలెక్టరు కార్యాలయంవద్దకు వచ్చారు. పోలీసు అధికారులు సహాయంతో రెవిన్యూ అధికారులు సత్యాగ్రహుల పూరేగింపును కలెక్టరు కార్యాలయం గేటువద్దనే ఆపారు. సత్యాగ్రహులు అక్కడనే నిన్నపాయంత్రం 6 గంటవరకు కూర్చొని వున్నారు. కలెక్టరు కార్యాలయం ముఖద్వారం మూసివేయబడినందున, కలెక్టరు కార్యాలయానికి వెళ్లదలచిన ప్రజలకు అసౌకర్యంగా వున్నది. నిన్నపాయంత్రంలోపలకు ఏలాటి సంఘటనలు జరుగలేదు. పరిస్థితి ప్రశాంతంగానే వుంది.

గుంటూరు జిల్లాలో సత్యాగ్రహం 14 నుండి ప్రారంభం

తెనాలి, ఫిబ్రవరి 6: గుంటూరు, తెనాలి, రేపల్లె, నరసారావుపేట, గురజాల కేంద్రాలలో ఈనెల 14 వ తేదీన సత్యాగ్రహం ప్రారంభించేందుకు గుంటూరుజిల్లా అఖిలపక్ష సమావేశం తీర్మానించింది.

నిన్న ఇక్కడ శ్రీ శ్రీ వెంకయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశం గుంటూరు జిల్లాలో సత్యాగ్రహాన్ని నడపడానికి 23 గురు సభ్యులతో ఒక కార్యాచరణసంఘాన్ని నియమించినది. ఈ కార్యాచరణ సంఘానికి శ్రీ వాడాల గోపాలకృష్ణయ్య అధ్యక్షులుగా శ్రీ కొత్త సత్యనారాయణ (ఎం. ఎల్. ఏ.) కార్యదర్శి.

ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథము సమావేశాన్ని ప్రారంభిస్తూ, శాంతియుతమైన సత్యాగ్రహము అన్నివిధాల సమర్థనీయమనీ, ఇతర పద్ధతులన్నీ విఫలమైనప్పుడు, శాంతియుతంగా సత్యాగ్రహము చేయడం తమకున్న రాజ్యాంగబద్ధమైన హక్కు అని అన్నారు. రాష్ట్రంలో భూమిశిస్తు 100 శాతం పెంచబడినదనీ, రు 9 కోట్లనుండి 18 కోట్లకు పెంచబడినదని అన్నారు.

శాసనసభలో ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి, వాడాల గోపాలకృష్ణయ్య వె. పి. కృష్ణారావు గార్లు కూడా ప్రసంగించారు. తరువాత జరిగిన బహిరంగసభలో, సత్యాగ్రహాన్ని బలపర్చి విజయవంతం చేయవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేస్తూ పలువురు ప్రసంగించారు.

వరంగల్ జిల్లాలో

వరంగల్, ఫిబ్రవరి 6: వరంగల్ జిల్లాలో, నిన్న మూడవదాటు సత్యాగ్రహం ప్రశాంతంగా జరిగిందనీ, ఎవ్వరినీ అరెస్టు చేయలేదనీ కలెక్టర్ శ్రీ కె. సుబ్బారావు తెల్పారు.

సత్యాగ్రహులు జట్టు జట్టుగా చేరి నినాదాలుచేస్తూ కలెక్టర్ కార్యాలయం ముందు, హనుమకొండలో తహసీల్ కార్యాలయంముందు కూర్చున్నారు. జట్టునాయకుడు శ్రీ మోహనరావ్ (ఎం. ఎల్. ఏ.) సహా ఇతర సత్యాగ్రహులను పోలీసులు అరెస్టుచేసి, ఆ తరువాత వదిలారు. జనగామలోని తహసీల్ కార్యాలయంముందు సత్యాగ్రహం చేసిన శ్రీ రామలు, (ఎం. ఎల్. ఏ.) తదితరులను కూడా పోలీసులు అక్కడినుంచి తీసుకెళ్లి వదిలివేశారు. శ్రీ వెంకటేశ్వరరావు (ఎం. ఎల్. ఏ.) నాయకత్వాన్న, నరసంపేటలో సత్యాగ్రహం చేసినవారిని కూడా పోలీసులు అదేవిధంగా చేశారు.

ఆర్థికమంత్రి

హైదరాబాదు, ఫిబ్రవరి 7: ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నేటి సాయంత్రం శ్రీశైలంనుంచి కారులో తిరిగి వస్తున్నారు. మార్గంలో ఈ పిరుదుత్రమే ఢిల్లీకి వెళ్లుతారు.

చమురు అన్వేషణ వినియోగం

హుమాయూన్ కబీర్‌తో ఇరాన్ ప్రతినిధివర్గం చర్చలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 6: చమురు ఇరానియన్ ఆయిల్ కంపెనీ ప్రతినిధివర్గం ఒకటి నేడు కేంద్ర పెట్రోలియం - రసాయనాల మంత్రి శ్రీ హుమాయూన్ కబీర్‌ను కలుసుకుని చమురు అన్వేషణ-ఉత్పత్తిలో భారత-ఇరానియన్ సహకారం గురించి చర్చించింది.

హల్దియా, మథురలలో చమురుశుద్ధి కర్మాగారాల స్థాపనలోనేగాక చమురును సంరక్షించు విస్తృత కార్యక్రమాలలోనూ ఇరాన్ సహకారం ఆశిస్తే, భారత్ హర్షిస్తుందని శ్రీ కబీర్ సూచించారు తెలిసింది. చమురు పరిశోధనాలంతో చమురుశుద్ధి రక్షణ పెంచుకునే దిశగా కూడా స్పష్టంచేశారు. భారత్‌లో తీరప్రాంతాలలో చమురుఅన్వేషణకై భారత-ఇరాన్ సంయుక్తకృషి జరుగుచున్నదని మంత్రి సూచించారు.

తక్షణ సహకారం కార్యరూపం దాలుచుటానికి వీలుగా ఒక బృందాన్ని తయారుచేయుటకు సంగిగా శ్రీ కబీర్ వారికి సంపూర్ణ సహకారం ఇస్తామన్నారు.

మంగోలియా

ఆసియాలో రష్యా మిత్రరాజ్యం

శ్రీ కూలిం

[ఎఫ్. ఎస్. ఎస్. విలేఖరి]

కమ్యూనిస్టు చైనా పరిపాలకులకు అనుబంధమున్న మరొక ఆసియా కమ్యూనిస్టు రాజ్యంలో ఒక్క మంగోలియా మాత్రమే పెకింగ్ బంధనంనుంచి తప్పించుకున్నది. అయితే దీనికి బదులుగా మాస్కో దాస్యం మాత్రం తప్పలేదు.

ఆసియాలో చైనా రష్యాలమధ్య కీలక స్థానంలోనున్న మంగోలియా చాలా కాలంగా రెండు దేశాలమధ్య స్పర్థలకు కారణమవుతూ వచ్చింది. అయితే ఇప్పటికే చైనాయే అయింది. కొద్దిమంది జాతీయవాదులు క్రింద, ఆ పిదప సోవియట్ క్రింద నుగ్గులూ చేస్తుంది. భవిష్యత్తు రష్యా పెత్తనాన్ని రాజ్యాధికారంగా చైనా అనుభవించినట్లు గాని పిస్తున్నది. నిజానికు మంగోలియాతో చేసుకున్న సరిహద్దు సమస్యలు చైనా పరిపాలనలో ఉండటం రష్యా ఎలుకలా రెండు దేశాలమధ్య స్పర్థలకు కారణమవుతూ వచ్చింది. అయితే ఇప్పటికే సైనికులు అయింది. కొద్దిమంది జాతీయవాదులు, మేధావులు, కవులు, శైలమార్గాలు అభివృద్ధి చేస్తున్నారు.

అయితే యూరప్ ఉపగ్రహదేశాలు మాదిరి మంగోలియాను చైనావారు కాపీ కుండా చాలా జాగ్రత్త పడుతున్నారు. బీరోక్రేటియా కొద్ది లోతు పాదర్శల ఫ్యాక్టరీలు, ఒక రేడియో కేంద్రం నిర్మిస్తున్నారు. గబీ ఎడారిలో హాంగయిన్లు పనులు బాధులు త్రవ్వుతున్నారు. పారిశ్రామిక వ్యవసాయ యంత్ర కేంద్రాలు చాలా త్రవ్వుతూ నిర్మిస్తున్నారు. సిమెంటు యూరప్ దేశాలనుంచి టెక్నీషియన్లు కొత్తగా వస్తున్నారు పని చేస్తున్నారు.

రాజధాని ఉలాన్ బేతర్ నేడు చైనీయుల పోలికలుగల నగరంగా పిలిచబడుతున్నది. 120 వేల జనాభాలో కొందరు ఆధునిక భావనలలో భాగాలలో నివసిస్తున్నారు. తతిమ్మావారు సుట్టిన కట్టిన పాకలలోను గుడారాలలోను ఉంటున్నారు.

తులా నదిగట్టున అద్భుతమయిన లోయలో ఈ నగరం ఉన్నది. ప్రభుత్వ భవనాలు, పాఠశాలలు, విశ్వవిద్యాలయం, నాటక - సంగీత మందిరం, లైబ్రరీ, స్టేడియములు, ఆస్పత్రులు, సినిమా హాలులు, 'స్టోర్సు' హోటళ్ళు అన్నీ పాశ్చాత్య పద్ధతులలో తీర్చిదిద్దే ఉంటాయి.

గత కొద్ది సంవత్సరాలలో రాజధాని చాలా శీఘ్రంగా అభివృద్ధి చెందింది. నగరం వెలుపల చిన్న పరిశ్రమలు నెలకొల్పబడినాయి. సంప్రదాయ రీత్యా కాపువేసే దేశ ప్రజ్ఞులతో పాటు చాతన జన్తీ ప్రజలు కూడా ఈ పరిసరాలలో కనుపిస్తూ ఉంటారు.

సోవియట్ చలవ, అండ మూలంగా ఈ అభివృద్ధి జరిగినా దీనికి పరిహారంగా రాజకీయదాస్యం తప్పిందికాదు. చైనా — రష్యా మధ్యనలో మంగోలియా రష్యావే నమర్థించింది. ప్రధాని సెడెంబాల్ చైనా కాపిటేడ్లను త్రోసివేస్తూవచ్చాడు. జాతీయ ధోరణులను అణచి వేశారు. చైనా రష్యాలను జయించిన మంగోలియన్ ఖీరుడు చెంఘిజ్ ఖాన్ 800 వ జయంత్యుత్సవాలను జరుపదలచిన నందుకు పాలిట్‌బ్యూరో సభ్యుడు, చరిత్రకారుడు లుయిసతుయిర్-టిపిర్ పార్టీనుంచి ఏడాది క్రితం వెళ్లగొట్టబడ్డాడు. తన లుయిర్‌పై నేరారోపణ నిజానికు చేసిన ఆయనకు చైనా మద్దతు ఉన్నదని అనుమానిస్తున్నారు.

సిద్ధాంత ప్రయోజనాలరీత్యా ఇతర రష్యా మిత్ర రాజ్యాలు రష్యా రాజ్యాలు మంగోలియాలు. చైనాలో అంగీ భారతదేశం - రాజీలు పుట్టగానే మంగోలియా కీలక స్థానం ఒక గొప్ప అంశంగా మారిపోయింది. ఒకదానొకటి పైన ఎదురుగా ఈ మధ్యనే వ్రాశారు: "ఇప్పుడు రష్యా కూడా ఈ కాలంలో మంగోలియా, ఉత్తర చైనా సంయోగ రియాలలోని కీలక పారిశ్రామిక కేంద్రాలన్నీ దాదాపు ప్రధాన స్థానంగా బాగా ఉపయోగపడుతాయి." ఈ చైనాను స్వాధీనం చేసుకోవటంలో మంగోలియాను ఒక స్థావరంగా ఉపయోగించుకోవాలని రష్యా ప్రయత్నిస్తున్నట్లు ఉన్నదని ఉన్నత పరిశీలకులు, ఉపాధ్యాయులు, వైద్యులు, ఇంజనీర్లు, సైనికులు, శైలమార్గాలు అభివృద్ధి చేస్తున్నారు.

మంగోలియా మొదటినుంచీ దేశ ప్రజల్లో ఉంది. వ్యవసాయం ముఖ్యమైన్నది. జనాభా సుమారుగా 60 నుండి తమ గొర్రెలను, దేశ ఆవు, గుర్రాలను, ఒంటెలను, కనుక ఇదు ఇప్పుడు మేపుకుంటూనే ఉంటారు. ఆధునిక పద్ధతిలో వ్యవసాయానికి ఇప్పుడు 210 లక్షల పశువులు, 120 లక్షల గొర్రెలు ఉన్నవి. కమ్యూనిస్టు పద్ధతిలో గ్రామీణులు 350 సహకార సంస్థల్లో, 25 ప్రభుత్వ ఫార్మాలో సంఘటితం అయ్యారు.

పశువులను సంబంధించి ఉత్పత్తి అయిన పనులు, లోళ్ళు, పాలు ముఖ్యంగా వాటికి ఇవటి పరిశ్రమలు ఎక్కువగా వస్తున్నాయి. చిన్న పరిశ్రమలు అనేవి పాదరక్షలు, బట్టలు, గొర్రెతోళ్ళు, లోళ్ళతుద్ధి ముఖ్యంగా వాటికి సంబంధించి ఉంటాయి.

పశువులు, తోళ్ళు, ఉన్ని, ఇవే ముఖ్యమయిన ఎగుమతులు. గ్రామీణులు స్వయం సమృద్ధి సాధించగలిగారు.

రాజధానిలో నూతన హోటలులో ఉంటు స్థానాలు, రష్యా-చైనా పరస్పర కలిగిన చైనావారు నిలుకు రవాణాకు ఏమాత్రం వెళ్లనివలనందున అధికారులు చికాకు పడుతున్నట్లు చెప్పుకున్నారు. ఇదివరలో మంగోలియాకు చైనా బరిపే ఎగుమతుల సంవత్సరంలో ఈ వెళ్లనివ్వడం బాగా ఉండేది. ఈ ఏడాదికి కోటాలో జరిపిన వాణిజ్య చర్చలు భగ్నమైనాయి. చైనా కార్మికులు ఇక్కడి పనులకు చాలా అవసరం. శీతాకాలం వచ్చేసరికి వారు వెళ్లిపోయారు. తిరిగి మరుసటివాటికి వస్తారో లేదో తెలియదు.

మొదట్లో మంగోలియాకు సమితి సభ్యత్వం లభించలేదు. కాని 1961 లో ప్రవేశం లభించాక సమితి సాంకేతిక మహాయం పొందాలన్న ఆసక్తి పెంపొందింది. ఈ ఏడాది 3 లక్షల డాలర్లు, వ్యవసాయ, ఆర్థిక కార్యక్రమాలకు కేటాయించారు. [illegible] ఫలితంగా పాశ్చాత్యదేశంతో సంబంధాలు వృద్ధి అవుతున్నవి. ఎక్కువమంది విద్యార్థులు పాశ్చాత్య యూరప్‌కు ప్రయాణాలు సాగిస్తున్నారు.

వారిలో 99% ట్రయినింగు పూర్తి చేసి కృతార్థులైరి. వారిని ప్రభుత్వము వేటిలోకు ఒక ఎగ్రిమెంట్ కోర్సుకైనా పిలువలేదు.

తేది 4-1-1964 దిని ఇండస్ట్రియల్ ట్రయినింగు, నిశాఖపట్నము 7 వారు 14-1-1964 తేదిని విశాఖపట్నము ఇండస్ట్రియల్ ట్రయినింగు ఇనిస్టిట్యూట్‌లో ఇంటర్వ్యూకి రమ్మని ఎమర్జన్సీ ట్రయినింగు అయినవారి నందరిని పిలిచినారు. ఇంటర్వ్యూలో పెట్టి అయినవారికి కోరపుట్టి ఎయిరోయింజను ఫ్యాక్టరీలో 1½ సం. ములు. ఎ పంటను ఇచ్చిన తదుపరి 5 సం. ములు వారు చెప్పినపని చేయుటకు బాండు వ్రాసి ఇంటర్వ్యూ కాలమందు జరపవలసినవి ప్రతి ట్రయినికి బాండుపారము ఇంటర్వ్యూ కార్డుతో జత కూర్చి పంపినారు.

తీరా ఇంటర్వ్యూకివెళ్లగా కోరపుట్టినుండి రిక్రూటింగు అధికారులు 18 మాసముల ట్రయినింగు ప్యాటయిన విద్యార్థులే కావాలి, మీకు మేము ఇంటర్వ్యూ చేయము అని తిరిగి ఎమర్జన్సీ ట్రయినీలను పంపేసినారు. ఇనిస్టిట్యూటుకు, ఎంప్లాయిమెంటుబారికి ఏమీ రూలు తెలియకుండగనే ఈ ఇంటర్వ్యూలు ఎమర్జన్సీ ట్రయినీలకు పంపినారా? ఎమర్జన్సీ ట్రయినింగు అయిన ఏ విద్యార్థుల బారలను ప్రభుత్వము గుర్తించి వెంటనే మీరా 12 నెలలు ట్రయినింగునిచ్చి సూర్తి సర్టిఫికేటుఇచ్చి, ఆ 18 మాసముల వారితో సమానంగా చేయుటగాని లేదా ప్రతి కంపెనీకూడా 6 మాసముల ట్రయినింగులయిన విద్యార్థులకు, ప్రతి దానియందు 18 మాసముల వారితోకూడ చేర్చుకొనుటకు అవకాశము ప్రభుత్వము త్వరలో జారీచేయగలందులకు ట్రయినీల తరఫున కోరుచున్నాను. —రమణి విశ్వనాథదాస్యులు, (నెల్లూరు)

* * *

దైవదర్శనానికి టిక్కెట్లు

అయ్యా, దేశమునందు నాస్తికత పెరుగుచున్నదను అభిప్రాయ మొకటియున్నను, ఆస్తికులగూడా హిందువుల ఆత్మసమీక్షలవల్ల వృద్ధి యగుచున్నదనుటకు ఎట్టి సందేహమును లేదు. దక్షిణ దేశీయులు భక్తి ప్రధానులుగా గలిగి భక్తి వంత ప్రదేశమైన వారు గనుకనే వీరికి "ద్రావిడులు" అనిపేరు. పవిత్రమను ఒకానొక వస్తువును కలదు. దేవాలయ పునరుద్ధరణంలో పాటు ఇట్టి భావాత్మకమగు భక్తి సంతరించు రోయుల హృదయములలో వెలకొనుచున్నవి? ఇది ఒక అతి ముఖ్యప్రశ్న.

నేను దేవాలయాలలో అనుసరిస్తూ చున్న ఒకానొక దురాచారము తొలగింపబడుట భక్తిపూర్వకవాతావరణములను సృష్టించవలసిన దానిమ్మకిదు. నిదర్శనగా దైవమీర్థదాదులు టిక్కెట్లను (రుసుము) కొని చేయించుచున్న పద్ధతి. ఆదాయము ఎంత ఎక్కువగా వచ్చి అందుకున్నను, ఆ పద్ధతిని తొలగించుట మేలు. నిజాలు ఆలోచన చేయుదుటగాక!.

(నరసరావుపేట) పి. వి. ఎల్. నరసింహారావు.

* * *

ఇండస్ట్రియలు ఎమర్జెన్సీ ట్రయినింగు విద్యార్థులు

అయ్యా! క్రిందటి సంవత్సరము ఫిబ్రవరిలో ఆంధ్రప్రదేశ్ డిపార్టుమెంటు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషనువారు అరుదుగాలు ఇండస్ట్రియల్‌కోర్సు (ఎమర్జన్సీ) అని పెట్టినారు. అది ఎక్కువగా డిగ్రీను విషయమై వెంకొల్పిరి. అందు దాదాపు ప్రతి ఇండస్ట్రియల్ ట్రయినింగు ఇనిస్టిట్యూట్‌లోను మూడువందలుమంది ట్రయినింగు అయిరి. కారణము లయినప్పటికీ - టిపిర్ పార్టీనుంచి ఏడాది క్రితం వెళ్లగొట్టబడ్డాడు. తన లుయిర్‌పై నేరారోపణ నిజానికు చేసిన ఆయనకు చైనా మద్దతు ఉన్నదని అనుమానిస్తున్నారు.

సిద్ధాంత ప్రయోజనాలరీత్యా ఇతర రష్యా మిత్ర రాజ్యాలు రష్యా రాజ్యాలు మంగోలియాలు. చైనాలో అంగీ భారతదేశం - రాజీలు పుట్టగానే మంగోలియా కీలక స్థానం ఒక గొప్ప అంశంగా మారిపోయింది. ఒకదానొకటి పైన ఎదురుగా ఈ మధ్యనే వ్రాశారు: "ఇప్పుడు రష్యా కూడా ఈ కాలంలో మంగోలియా, ఉత్తర చైనా సంయోగ రియాలలోని కీలక పారిశ్రామిక కేంద్రాలన్నీ దాదాపు ప్రధాన స్థానంగా బాగా ఉపయోగపడుతాయి." ఈ చైనాను స్వాధీనం చేసుకోవటంలో మంగోలియాను ఒక స్థావరంగా ఉపయోగించుకోవాలని రష్యా ప్రయత్నిస్తున్నట్లు ఉన్నదని ఉన్నత ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వైద్యులు, ఇంజనీర్లు, సైనికులు, శైలమార్గాలు అభివృద్ధి చేస్తున్నారు.

మంగోలియా మొదటినుంచీ దేశ ప్రజల్లో ఉంది. వ్యవ

విద్యావిధానం లక్ష్యాల స్పష్టీకరణ అవసరం

కరీంనగర్ జిల్లా ఉపాధ్యాయ సభలో శ్రీ వి. పి. రాఘవాచార్యులు వివరణ

కరీంనగర్, ఫిబ్రవరి 5:

శాసనమండలి సభ్యులు శ్రీ వి. పి. రాఘవాచార్యులుగారు ఇక్కడ జరిగిన కరీంనగర్ జిల్లా నాల్గవ ఉపాధ్యాయ మహాసభలకు అధ్యక్షులై సహస్రాధిక ప్రభుత్వ విద్యావిధానానికి గల లక్ష్యాలు స్పష్టంగా నిర్వచించి ఉపాధ్యాయులకు, విద్యాశాఖాధికారులకు అందజేయాలని కోరారు. ఈ లక్ష్యంకూడా నిర్మింపనున్న సమాజ స్వరూప స్వభావాలకు అనుగుణంగా వుండాలని కోరారు.

ప్రజా కవి [illegible] డాక్టర్ సి. నారాయణరెడ్డి ఈ సభలో ప్రారంభోపన్యాసం చేస్తూ పాఠశాలలను, కళాశాలలను విద్యార్థి యొక్క వికాసాని పూర్తి అవకాశం ఉండే వాతావరణాన్ని ముందుగా సృష్టించాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీ డి. రాజన్న (కరీంనగర్ జిల్లా) మాట్లాడుతూ, ఈ జిల్లా శాఖ 1947 నుండి ఏర్పడిందనీ, 1952—53 నుండి మరుగున పడిందనీ, మూడు సంవత్సరాల క్రితం మళ్లీ పునరుద్ధరణ జరిగిందనీ వివరించారు. ప్రస్తుతం మూడు అధ్యయన శిబిరాలు, రెండు కార్యకర్తల శిక్షణ, ఓరలు, 1963 లో జిల్లా పరిషత్తులకు సభ, 1961 లో రాష్ట్ర కార్యకర్తల శిక్షణ శిబిరం నిర్వహించారని. జిల్లాలోని బేసిక్ పాఠశాలలను గురించి రాష్ట్ర సంఘానికి ఒక నివేదిక సమర్పించారనీ ప్రసంగాలు కూడా ప్రచురించారనీ చెప్పారు. 1957 లో 890 మంది సభ్యులతో ప్రారంభమైన ఈ సంఘంలో నేడు 3,000 మంది సభ్యులు కల రన్నారు. జిల్లా అధ్యాపక మందిరం, సమితులలో అధ్యాపక మందిరాల నిర్మాణానికి చేస్తున్న కృషిని వివరించారు.

శ్రీ రాఘవాచార్యులుగారు తమ అధ్యక్షోపన్యాసంలో ఇలా అన్నారు:

"విద్య సంపదను సృష్టించు చేయు మార్గాలు వెదకడానికంటె పూర్వం, దాని స్వరూపమును నిర్ణయించవలసి ఉంటుందని నే నభిప్రాయ పడుతున్నాను. మన బాల బాలికలకు విధ దశలలో ఎట్టి విద్య సంపద ఎంతటి ప్రమాణంలో అందజేయాలి అనునది నిర్ణయం కావాలి. విద్య సంపద స్వరూపము, ప్రమాణము నిర్ణయించుకుముందు మన విద్యా విధానానికిగల లక్ష్యము లేవో మనము నిర్ణయించవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ లక్ష్యములు మనము నిర్మించనున్న సమాజ స్వరూప స్వభావాలకు అనుగుణమైనవి కావాలి. ఈ లక్ష్యములు ఏమి అని మీరు ప్రశ్నించవచ్చును. లేదని నొక్కివక్కాణించవచ్చును. కాని ఆ లక్ష్యములు స్పష్టముగా లేవని అని ఉపాధ్యాయులుగాని, పర్యవేక్షకులుగాని, పిల్లల తల్లిదండ్రులుగాని తెలియవని మాత్రమే చెప్పగలను. తత్ఫలితంగా నిశ్చితమైన పాఠ్య పుస్తకాలే ఉపాధ్యాయుని పనికి సాధనము లౌతున్నవి. పర్యవేక్షకులు ఆ పాఠ్య పుస్తకములనుబట్టి పర్యవేక్షణ జరుపుతున్నారు. పరీక్షకు అదేనని చేస్తున్నారు. ఈ గొడవలేమి తెలియని తల్లిదండ్రులు తమ పిల్లలకు మామూలు ప్రాపంచిక జ్ఞానము లేకపోవుట, తప్పులులేక ఇంగ్లీషు వ్రాయలేకపోవుట, మాట్లాడలేకపోవుట, ఎక్కాలు రాకపోవుట, సంవత్సరాల పేర్లు తెలియక పోవుట, వగరాల ఉనికి, నదుల గమనము, మంత్రులు, ప్రధాన మంత్రుల పేర్లు రాకపోవుట "ఇదెక్కడి చదువు బాబూ! చదువు వేస్తే ఉన్న మతిపోయిందే" అని ఆందోళన పడడమూ, పరీక్షకులను పరిహసించడమూ, పత్రికలు దుయి పట్టడమూ ఈ లోపం కన్నిటికి ఉపాధ్యాయుడే కారకుడని అపవాదు రావటమూ ఇప్పుడున్న స్థితి.

కనుకనే మన విద్యా విధానానికి గల లక్ష్యాలు స్పష్టముగా నిర్వచించి ఉపాధ్యాయులకు విద్యా శాఖాధికారులకు అందజేయాలని నేను చెప్పదను. బాలుర శారీరక, మానసిక, నైతిక, సాంఘిక, కళాత్మక, నైతిక, ఆధ్యాత్మిక శక్తులేయే దశలో ఎంతెంత పెట్టుట్లు వికసింపజేయాలో దేశాభిమానము, నాగరిక జీవనము, సాంస్కృతిక సంగతి, సౌందరిత మున్నగు లక్షణా లెట్లు పెంపొందించాలో, భావి జీవితమును విజయవంతంగా గడుపుటకు పిల్లలకు కావలసిన అనుభవాలు ఏ యే కార్యకలాపాల ద్వారా పాఠశాలలో సమకూర్చాలో, ఇవేకాక మనం నిర్మించ దలచుకొన్న సమాజ స్వరూప లక్షణమూ రూపం విద్యా విధానంలో ప్రతిబింబించే దెలాగో స్పష్టపరచి ఉపాధ్యాయునికి తాను చేయవలసిన పని యేమి స్వరూపము, స్వభావము, ప్రమాణము తాలియవు. దారి తెలియకపోతే ప్రయాణం చేసిన ఎడవుతాడు. లేని యెడల పిచ్చివాడు అయిపోకొంటూ పొంచిన వాడలు తాను తప్పు దారి పట్టి, పిల్లలను తప్పుదారి పట్టించవచ్చు. గోరంతో దింపవేయవచ్చు."

విద్యా లక్ష్యాలు నిర్వచించబడిన తర్వాత, ప్రస్తుత విద్యా ప్రణాళికలో ఆ లక్ష్యాల చేరుట అవసరమైన మార్పులు చేయవచ్చును. ఈ మార్పులు జరగేటందుకు కూడా ఉపాధ్యాయుల సహకారం ఎంతో అవసరం. విద్యా ప్రణాళికను, పాఠ్య పుస్తకాలను అనుసరించి ఉపాధ్యాయులు పాఠశాలలో పనిచేయవలసి ఉంటుంది. కనుక ఉపాధ్యాయులు తమ పాఠశాలలో పనిచేయు విధానాన్ని గురించి ఆలోచించి చెప్పే బాధ్యత వారిదే. విద్యార్థులలో నానాటికి క్రమక్షీణిస్తున్న క్రమశిక్షణ లోపం పనికి వస్తున్నవి. రాజకీయ పార్టీల ప్రభావం వారిని నిర్మూలనా పాటుతున్నందున విద్య పట్ల వారి శ్రద్ధ సహించడం తగ్గి పోతున్నది. దీనికి లోడు ఉపాధ్యాయులు కూడా తమ అర్హతకు స్థితి బహిరంగా ఉన్నందున ఒక విధమైన నిరాశతో, మొక్క మొక్కుతో పని చేయవలసి వస్తున్నది. మరలా కాలంలో మనం పరీక్షా విధానం. దీనివల్ల విద్యార్థులు కేవలం జ్ఞాపకశక్తినే పరీక్షించడం జరుగుతున్నది. అటువంటి పరీక్షలు ఎదుర్కొనే విద్యార్థులు పాఠశాలలో పాఠాలు శ్రద్ధగా వినకపోవడం జరుగుతున్నది. ఇటువంటి పరిస్థితి మనకు ఉండే వారి పరిస్థితి పూర్తి అవకాశం ఉండే వారి పరిస్థితి కన్నా ఎంతో తక్కువగా ఉంటుంది. ఇటువంటి పరిస్థితి మనకు

స్వర్ణకారులకు ఇండ్ల పన్ను మినహాయింపు

అనంతపురం పురపాలకుల తీర్మానం

(స్వకీయ ప్రతినిధి)

అనంతపురం, ఫిబ్రవరి 5: అనంతపురం పురపాలక సంఘంలో కౌన్సిలర్ శ్రీ కె. వి. సీనులు శెట్టి అధ్యక్షతన సమావేశమై అల్పాదాయ పన్నునిబంధన అనవసరమనే ఒక ప్రయోజనాన్ని వ్యక్తీకరించారు. కొత్త పురపాలక సంఘం చట్టంలో ఇందుకు నివారణ చేయాలని సభ్యులు ప్రభుత్వానికి సూచనను పంపారు.

సమావేశాలు జరిగే హాలులో కొన్నాళ్ళుగా కూర్చుని పనిచేస్తున్న కార్మికులు ఎ.సి. అర్జీని ఉపసంహరించారు. మునిసిపల్ ఉద్యోగస్థాయిని పెంచాలని కోరుతూ సమ్మెలో పాల్గొనబోవు సమ్మెను వెట్టి అర్జీసమర్పించారు. అర్జీ అంగీకరించారు.

పట్టణ అభివృద్ధి పథకం కొరకు 250 మీ. కూపరాయం చొప్పున ఇన్నుమతి ప్రభుత్వాన్ని కోరారు. ఈ తీర్మానం పరిశీలన రూపంలో పంపాలని మునిసిపాలిటీ డైరెక్టరునుంచి సూచన వచ్చింది. దీనికోసం 15 ఎకరాల స్థలం నిర్మాణానికి కౌన్సిల్‌లో శ్రీయుతులు పి. రామారావు, ఎస్. రామారావు, వకుళాంబ, కొండప్పగార్లతో ఒక కమిటీని నియమించారు.

స్వర్ణనియంత్రణ చట్టంవల్ల స్వర్ణకారులకు పనులులేక జీవనముగడుపుట కష్టంగా వున్నందున మునిసిపాలిటీలో వారి ఇండ్లపై పన్ను మానేయాలని కోరుతూ శ్రీ యస్. రామారావు, శ్రీ జి. డి. జ్ఞానయ్య తెచ్చిన తీర్మానాన్ని ఆమోదించారు.

మడ్డిపల్లిలో పోలీసుదళం

తాడిపత్రి, తాలూకా మడ్డిపల్లిలో పార్టీ కక్షలవల్ల శాంతిభద్రతలకు భంగంకలుగకుండా కాపాడడానికి ఒక పోలీసుదళాన్ని ఏర్పాటు చేశారు. జనవరి 27న ఈ గ్రామంలో పోలీసు కాల్పులు జరగగా ముగ్గురు మరణించారని, ఒకరు అపాయస్థితిలో వున్నారని ప్రకటన జరిగింది.

అయితే ఈ కాల్పులను గురించి న్యాయవిచారణ జరపగోరుతూ అనంతపురం బార్ అసోసియేషన్‌వారు శ్రీ ఆర్. కృష్ణశాస్త్రి అధ్యక్షతను సమావేశమై తీర్మానించారు. శ్రీ వై. శేషగిరిరావు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు. హైకోర్టు జడ్జిద్వారా న్యాయవిచారణ జరిపించాలని కోరుతూ పి. ఎస్. పి. రాష్ట్రసింహ కార్యదర్శి శ్రీ యం. రామచంద్రరావు ముఖ్యమంత్రికి ఒక విజ్ఞప్తిని పంపారు.

పంజాబ్ కాంగ్రెస్‌లో యిద్దరు ప్రజాతంత్ర సభ్యుల ప్రవేశం

చండీగఢ్, ఫిబ్రవరి 6: మాజీ కాంగ్రెస్ తిరుగుబాటుదారులే కొత్తగా ఏర్పాటుచేయబడిన ప్రజాతంత్ర పార్టీ సభ్యులు శ్రీ ముల్కాన్ సింగ్, శ్రీ ప్యారాసింగ్, తిరిగి కాంగ్రెసులోకి శాసనసభా కాంగ్రెస్‌పార్టీలోకి చేర్చుకొనబడ్డారు.

శాసనసభా పార్టీనాయకుడు సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్, వీరి పునః ప్రవేశాన్ని స్వాగతించినవున్నారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ కంటికి ఆపరేషన్ జరిగినందున ఉపరాష్ట్రపతి డాక్టర్ జకీర్‌హుస్సేన్ ఫిబ్రవరి 5 న రాష్ట్రపతి పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఆ సందర్భంలో ప్రధాన న్యాయమూర్తి శ్రీ గజేంద్రగడ్కర్ నుంచి అధికార ప్రమాణస్వీకారం చేశారు.

వచ్చే ప్రణాళికాంతానికి 175 లక్షల టన్నుల ఉక్కు

సారథ్య బృందంచే లక్ష్యనిర్ణయం: బొకారోకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సిఫార్సు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: రాబోయే ప్రణాళికాంతానికి 1 కోటి 75 లక్షల టన్నుల ఉక్కుకడ్డీలు లేదా 1 కోటి 30 లక్షల టన్నుల సెమీఫినిష్డ్ ఉక్కు (ఫినిష్డ్ స్టీల్) ఉత్పత్తి చెయ్యాలన్న లక్ష్యాన్ని ఇనుము ఉక్కు పరిశ్రమల సారథ్య బృందం సిఫార్సు చేసింది.

బొకారో ఉక్కు కర్మాగారం 1970–71 నాటికి 25 లక్షల టన్నుల ఉక్కుకడ్డీలు తయారు చేయగలిగేందుకుగాను, దాని నిర్మాణం పూర్తిగావించడానికి అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఈ బృందం విజ్ఞప్తిచేసింది. ఐదవ ప్రణాళిక ప్రారంభ కాలానికి అందులో ఉత్పత్తి సదుపాయాలు పూర్తిగా ఏర్పడి, 40 లక్షల టన్నుల ఉక్కుకడ్డీలు తయారు కాగలవని ఆశిస్తున్నాను.

ఈ బృందంలో ఉక్కుశాఖ, ప్రణాళికా సంఘం, ప్రభుత్వ, వ్యక్తిస్వామిక రంగాలలోని ఉక్కు ఉత్పత్తిసంస్థల ప్రతినిధులు ఉన్నారు. బొకారో ప్రాజెక్టు నిర్మాణం నిర్విఘ్నంగా కొనసాగాలనీ, మొదటిదశ నిర్మాణం పూర్తికావడానికి, రెండవ దశ నిర్మాణం ప్రారంభం కావడానికి మధ్యవ్యవధిఉండరాదనీఈ బృందం సూచించినట్లు తెలిసింది.

నాలుగవ ప్రణాళిక లక్ష్యంగా పెట్టుకున్న 1 కోటి 75 లక్షల టన్నుల ఉక్కులో 15 లక్షల టన్నులు ఎగుమతి చేయవలసి ఉన్నది. ఎగుమతులను లెక్కలోకి తీసుకొనక పోతే, 1970–71 నాటికి 1 కోటి 60 లక్షల టన్నుల కడ్డీలు తయారుచేయవలసి ఉంటుందని బృందం అంచనావేసింది.

అందువల్ల పెట్టుకున్న లక్ష్యాన్ని సాధించగలగాలంటే 1 కోటి 80 లక్షల టన్నులనుంచి 1 కోటి 90 లక్షల టన్నుల వరకూ కడ్డీలు తయారుచేయగల సదుపాయాలు అవసరమని నొక్కిచెప్పింది.

నాలుగవ ప్రణాళికాకాలంలో బొకారో కర్మాగారాన్నేకాక 15 లక్షల టన్నుల కడ్డీలు తయారుచేయగల మరొక ఉక్కు కర్మాగారాన్ని నిర్మించాలని, వేరొక కర్మాగారాన్ని బ్లాస్ట్ ఫర్నేస్ దశవరకూ నిర్మించాలనీ బృందం సూచించింది.

గోవా–హుబ్లీ ప్రాంతంలో ఉక్కు కర్మాగారం ఏర్పాటుకుగల సాధ్యాసాధ్యతలనుగూర్చి జరిగిన పరిశీలనం తాలూకు నివేదిక ఉక్కుశాఖకు అప్పుడే అందింది. బైలాదిల్ల–విశాఖపట్టణం ప్రాంతంలో తలపెట్టిన కర్మాగారం తాలూకు నివేదిక ఈ వెలాఖరులోగా అందుతుంది.

నైవేలీ లిగ్నైట్ సహకారంతో 5 లక్షల టన్నుల ఉక్కుకడ్డీలు తయారుచేయడానికి పాలెంలో ఒక కర్మాగారం ఏర్పాటుచేసే విషయమై ఈ సంవత్సరం ద్వితీయార్థంలో ప్రాజెక్టు నివేదిక లభించవచ్చు.

ఉక్కు ఇనుము సంబంధించినంతవరకూ 40 లక్షల టన్నులు ఉత్పత్తి చేయాలన్న లక్ష్యాన్ని బృందం సూచించింది. ప్రస్తుతం ప్రభుత్వరంగంలోని మూడు ఉక్కు కర్మాగారాలలో 10 లక్షల టన్నులు, వ్యక్తిస్వామికరంగంలోని కర్మాగారాలలో 7½ లక్షల టన్నులు, దుక్కి ఇనుము ఉత్పత్తిచేసే సదుపాయాలు ఉన్నాయి కనుక అదనంగా 22½ లక్షల టన్నులు ఉత్పత్తిచేయాలన్నమాట.

మరో ఆరు బ్లాస్ట్ ఫర్నేస్‌లు ఏర్పాటు చెయ్యాలనీ, వీటిలో అధికభాగం ప్రభుత్వరంగంలో ఉండాలనీ బృందం సిఫార్సుచేసింది. నాలుగవ ప్రణాళిక అంతమయ్యేనాటికి ఒక్కొక్క బ్లాస్ట్ ఫర్నేస్ 4 లక్షల టన్నులు ఉత్పత్తి చేయగలుగుతుంది.

బృందం సిఫార్సులు ఇప్పుడు ఉక్కుశాఖకు, ప్రణాళికా సంఘానికి వెళతాయి. ఇనుము, ఉక్కుశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. వాంఛూ బృందం సమావేశానికి అధ్యక్షత వహించారు.

విద్యావిధానంపై కేంద్ర అధ్యయనం

పూర్తిగా వుండాలని పంజాబు సభ సూచన

పాటియాలా, ఫిబ్రవరి 5: విద్య అన్ని స్థాయిలో కేంద్రప్రభుత్వం నిర్వహించే సమయం ఉండాలని పంజాబ్ విద్యాసభ చేసిన సూచనను కేంద్ర ఉపవిద్యామంత్రి శ్రీమతి టి. ఎస్. పాండరందాసురంద్రన్ నేడు పార్లమెంటు.

దేశం మొత్తంలోని విద్యా కార్యకలాపాలను సమన్వయపరచటానికి అవి ఒకే విధంగా ఉండేట్లు చేయటానికి కేంద్రప్రభుత్వానికి అధికారాలు ఉండాలని ఆమె అన్నారు.

విద్యాకేంద్ర అంశంగా ఉండాలనే సూచనపై అంగీకారానికి రావలసిన బాధ్యత రాష్ట్రాలదే యందు ఉన్నదని ఆమె తెల్పారు.

సభకు ఆమె అధ్యక్షతవహించారు.

కేంద్రప్రభుత్వం న్యాయకోవిదులతో ఒక సంఘాన్ని వెలార్పించింది, ఆ సంఘం దేశంలో ఒకేరకమైన విద్యాస్వరూపాన్ని తీసుకునిరావటానికి సంబంధించి రాజ్యాంగంలోని అంశాలను పరిశీలిస్తుందని ఆమె తెల్పారు.

పంజాబ్ గవర్నర్ శ్రీ పట్టంతానుపిళ్లై సమావేశానికి ప్రారంభోత్సవం జరిపారు.

రష్యాకు అమెరికా గోధుమలు

లైసెన్సులు మంజూరు

వాషింగ్టన్, ఫిబ్రవరి 5: రష్యాకు 2,05,00,000 డాలర్ల ఖరీదైన గోధుమలను ఎగుమతిచేయటానికి నేడు అమెరికా వాణిజ్యశాఖ లైసెన్సులు మంజూరు చేసింది.

రష్యాకు ఎగుమతిచేయటానికి అమెరికా ప్రభుత్వం అమెరికన్ వ్యాపారులకు యింత వరకు అధికారమిచ్చిన మొత్తం డిసెంబరులో 3040 లక్షల డాలర్లు. అయితే వారిలో తప్పనిసరకు 8,00,00,000 డాలర్లకు కొంచెం ఎక్కువగా సుమారు 10 లక్షల టన్నులగోధుమలను మాత్రమే అమ్మారు.

వాణిజ్యశాఖ నేడు 22,00,000 డాలర్ల ఖరీదైన గోధుమలను యుగోస్లావియాకు, 17,00,000 డాలర్ల ఖరీదైన గోధుమను టూర్పులర్మాసికి అమ్మటానికి కూడా అధికారమిచ్చింది.

రష్యా చైనాల సరిహద్దు గుర్తింపు

త్వరలో సంప్రదింపులు

పెకింగ్, ఫిబ్రవరి 5: చైనా రాష్ట్రపతి మావో సింకియాంగ్‌కు సోవియట్ యూనియన్‌కు మధ్య సరిహద్దు గుర్తించటానికి పెకింగ్ లేక మాస్కోలో త్వరలో సంప్రదింపులు ప్రారంభం అవుతాయని అభిజ్ఞవర్గం వారొకరు తెల్పారు.

ఈ ఉభయ ప్రభుత్వాల మధ్య యిటీవల కుదిరిన ఒక ఒప్పందాన్నిజట్టే యీ నిర్ణయం కుదిరింది.

దక్షిణవియత్నాం కొత్త ప్రభుత్వం: ఫ్రాన్స్ గుర్తింపు

పారిస్, ఫిబ్రవరి 5: జనవరి 30 నాటి నిష్క్రమణ తరువాత జనరల్ నూయెన్‌ఖాన్ దక్షిణ వియత్నాంలో కొత్తగా ఏర్పాటుచేసిన ప్రభుత్వాన్ని ఫ్రాన్స్ గుర్తించినట్లు ఫ్రెంచి విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు తెల్పారు.

న్యాయపంచాయతీలు

గ్రామపెద్దలతో ఏర్పాటుకు యోచన: కేంద్ర న్యాయ మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 5: గ్రామపెద్దలతో కూడిన న్యాయ పంచాయతీలకు చట్టరీత్యా తగురూపం ఇవ్వాలని, ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ. కె. సేన్ నేడిక్కడ పాత్రికేయులతో తెల్పారు. గౌరవ మేజిస్ట్రేట్లు తరచుగా సమావేశం ప్రారంభిస్తూ వెళ్ళడించారు. గౌరవ మేజిస్ట్రేట్ల వ్యవస్థ ప్రయోజనకరంగా వున్నదని చెప్పారు.

"బారత్‌లో మాత్రం ఈ గ్రామ న్యాయ పంచాయతీల వ్యవస్థ బాగానే పనిచేస్తున్నది. గ్రామ పెద్దలు న్యాయనిర్ణయం బాధ్యత వహించటం దీని లక్ష్యం. దీని చట్టరూపం ఇచ్చి ఇంకా అభివృద్ధికరంగా మార్చుచేయాలని ఆలోచిస్తున్నాం."

"బారత్‌లో స్వాతంత్ర్యసిద్ధికి ముందు గౌరవ మేజిస్ట్రేట్ల చట్ట బలంగా విశ్వాసం వుండేది కాదు. న్యాయమూర్తులనే ఎక్కువగా గౌరవించారు. బ్రిటిష్ పాలకులు తమకు అనుగుణంగా వుండే మేజిస్ట్రేట్లను మాత్రమే నియమించేవారు. అందుకనే వారికి ప్రజావిశ్వాసం లభించలేదు. ఒప్పందు అనబడు ఈ వ్యవస్థను రద్దుచేయాలని ప్రముఖ రాజకీయ నేతలు భావించారు. కాని దరిమిలా అభిప్రాయాలు మార్చుకున్నారు. ఎందుకంటే సాధారణ గ్రామపెద్దలు త్వరగా న్యాయాన్ని ప్రసాదించగలరని భారతీయులు విశ్వసించారు" అని వివరించారు.

స్పైరవ సమస్య పరిష్కారాన్ని గురించి తమకు ఉపయుక్తమన్న మధ్యస్థానికి 'మరికొంచెంఆశ' ఏర్పడిందని నిన్న మధ్యాహ్నం నాటో కార్యదర్శి శ్రీ డిర్క్‌స్టికర్ వాషింగ్టన్‌లో పత్రికాప్రతినిధులకు వెల్లడిచేశారు. అధ్యక్షభవనంలో శ్రీ జాన్సన్‌తో సమావేశాలు జరిపినతర్వాత ఆయన ఈ వ్యాఖ్యానం చేశారు. తమకు స్పైరవ సమస్యకు సంబంధించి కొంత కొత్త సమాచారం తెలిసినందున తమలో ఆశాభావం రేకెత్తిందని ఆయన అన్నారు.

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

హెచ్ ఎం టి వాచీలు

జనత (పురుషులకు స్టెయిన్‌లెస్‌స్టీల్) సిటిజన్ (పురుషులకు గోల్డ్ ప్లేటెడ్) సుజాత (స్త్రీలకు గోల్డ్ ప్లేటెడ్)

విక్రయించు స్థలములు:

హెచ్ ఎం టి షోరూం 158, మౌంట్‌రోడ్, మద్రాసు-2.

హెచ్ ఎం టి షోరూం నైజాం షుగర్ ఫ్యాక్టరీ బిల్డింగ్, ఫతే మైదాన్, హైదరాబాద్

హెచ్ ఎం టి డేలూర్ బిల్డింగ్, మహాత్మాగాంధీ రోడ్, ఎర్నాకులం.

హెచ్ ఎం టి వాచ్ ఫ్యాక్టరీ సేల్స్ & సర్వీస్, 6/47, అనాషిరోడ్ (లక్ష్మీ బిల్డింగ్ పక్కన—పోస్టాఫీసు పెట్టెలు, కలెక్టరేట్ బిల్డింగ్ తరువాత) కోయంబత్తూరు

మరియు ఫ్యాక్టరీనుండి పోస్టుద్వారా కూడా పొందవచ్చును:

హెచ్ ఎం టి వాచ్ ఫ్యాక్టరీ,
జలహళ్లి పోస్టు,
బెంగుళూరు – 13.

క్రమంతప్పక వాడండి
నీమ్ టూత్‌పేస్ట్
అదనిక టూత్ పేస్టులో వాడండు అవసరమైన కొనరము వున్నందుకో కంగ. వేపలోని క్రమంతమైన లాగమలన్నియు కలిగివున్న ఒకే టూత్ పేస్ట్
కలకత్తా కెమికల్ కలకత్తా-29
NTP-192-TE

సినిమాలు

సాహినీస్ - ఫోన్: 41310
రాజకుమారి థియేటర్
ఆ. ఏ. పంబులూరు
9-2-64 ఆదివారం మ. 12 గం. లకు
'అప్పుచేసి పప్పుకూడు'

కృష్ణవేణి థియేటర్ - బుధ్రాజు టి. నగర్ ఫోన్ అప్పారావు. ఫోన్ 42151
తేది 9-2-64 ఆదివారం ఉ॥ 10 గంటలకు
'రత్నమాల' (తెలుగు)
ఏ. నాగేశ్వరరావు, పి. భానుమతి, సి.హెచ్ ఆర్ గొప్ప పటేటులు నటించిన గొప్ప చిత్రం.

ఏజెంట్లు కావలెను
(కొత్తగా కనుమతి అయిన వాచీలకు ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజెంట్లు కావలెను. వివరములకు వ్రాయండి:
VIJAYA RAJAN WATCH CO.,
P.B. 3068, BOMBAY-3 BR

మైసూరు ఫారెస్టు డిపార్టుమెంటు

సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు
తేది 18 జనవరి 1964

ఇందువలన యీవస్తువులకి తెలియజేయునది యేమనగా, హున్సూరు, ప్రభుత్వ కలప డిపోలో యీ క్రింద వివరించిన రకములు, పరిమాణముల కలపను, బహిరంగవేలములో డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు, వారిచేగాని, లేక వారి అధికారము పొందిన యితర అధికారిచే గాని, విక్రయింపబడును.

టెండరు డిపో వుండే స్థలము	వేలము తేదీ, కాలము		వేలమునకు లభించే కలప జాతి పరిమాణము	
కూర్గు టెంబరు డిపో, హున్సూరు	1964 ఫిబ్రవరి 24 సోమవారం, 25 మంగళవారం 26 బుధవారం, ప్రతిదినము వేలం ఉ॥10 గంటలకు ప్రారంభమగును.	1. రేకు	15,000	ఘ.న అ॥
		2. బిటి	5,000	,,
		3. హోన్నె	15,000	,,
		4. మద్ది	20,000	,,
		5. నంది	15,000	,,
		6. ఇతరములు	20,000	,,
		7. పరిమాణములు	10,000	,,

గమనిక :—బిటి జాతిలో షిప్‌మెంటులకును 24–2–1964 ఉదయము 10 గంటలకు విక్రయింపబడును.

గమనిక :—1. పై పరిమాణములు యించుమించుగా వుండును.
2. పరతుల వివరములు, అమ్మకము షరతులు, యథాప్రకారమే వుండును. పూర్తి వివరములుగల నోటిఫికేషన్ వారీ పనిచేయువారు డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు వారికి దరఖాస్తు చేసి, ఆఫీసు దినములలో, ఆఫీసువేళలలో పొందవచ్చును.
3. వేలము మొత్తము చెల్లించని వారి కలపమరల విక్రయింపబడును.
4. బాకీదారులను, వేలములో పాల్గొనివారు.
5. మొదటి డిపోవేలములో పాల్గొనేవారు, తాము నివసిస్తున్న లేక ఎక్కువ ఆస్తిగల ప్రాంతములపై అధికారములగల తహశీల్‌దారు, గ్రామ పంచాయితీ చైర్మెన్, తాలూకా బోర్డు ప్రెసిడెంటు, మునిసిపల్ చైర్మెన్‌దారా పొందిన అయిడెంటిఫికేషన్ సర్టిఫికేటును వేలము జరుపు అధికారి లేక వారిచే అధికారము పొందిన అధికారముందు దాఖలుపర్చి, పాల్గొనవలెను.
6. వేలము అమ్మకము జరుపు ఆఫీసరుచేత వేలముపాట ఆమోదింపబడగానే, పాట మొత్తములో (1/4) నాలుగవవంతును ఆరవ డిపాజిట్టులో జమ చేయవలెను. మిగిలిన (3/4) మూడుభాగముల వంతును, వేలము ముగిసిన 4 క్యాలెండరు నెలలు లేక సామగ్రి తీసికొని పోవులోపల యేదియందుగా వుంటే దానిలోపల స్టేటుబ్యాంకు ఆఫ్ మైసూరు అధికార ప్రాంతములోగల ప్రభుత్వ ఖజానాలోగాని రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాలోగాని, స్టేట్ బ్యాంకు ఆఫ్ మైసూరు నందు గాని చెల్లించి పొందిన రసీదు చలానాను డివిజనల్ ఫారెస్టు ఆఫీసరు, సౌత్ కూర్గు డివిజన్, హున్సూరు లేక అసిస్టెంటు కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, సిటిడి హున్సూరు వారికి చేరుటట్లు చూడవలెను.

డి. జి. వెస్ వి.
డివిజనల్ ఫారెస్టు ఆఫీసు,
సౌత్‌కూర్గు డివిజన్, హున్సూరు

భూమిశిస్తు సత్యాగ్రహం: ముఖ్యమంత్రి ఖండన

ప్రజలను రెచ్చగొట్టి ఘనత సంపాదించ గోరటం దురదృష్టమని వ్యాఖ్యానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 5: అదనపు భూమిశిస్తు చట్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న సత్యాగ్రహాన్ని సుబ్బమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డి నేడు ఖండించారు. వారి మాటలో 'సత్యం' ఏమన్నదని ఆయన ప్రశ్నించారు. అవి అవసరమని రెలిస్తే ప్రజలు తాపీ ఈ బరువులకు ఎంతో యిష్టంగా స్వీకరిస్తారని, వాటిగురించి ప్రజలను రెచ్చగొట్టి ఘనతను సంపాదించుకోవాలని కొంతమంది ప్రయత్నించటం దురదృష్టం అని ఆయన అన్నారు.

'ఆంధ్రప్రదేశ్'లో వెలువడిన ప్రకటనకి వ్రాసి లేఖలో ఆయన యిలా వ్రాశారు:

"క్రింటటిలేఖలో నేను అదనపు భూమిశిస్తు చట్టానికి వ్యతిరేకంగా ప్రతిపక్షాలు (కమ్యూనిస్టు, ప్రజాపార్టీ) అందోళన జరుపదలచినట్టు తెలిపించిన విషయమై ప్రస్తావించాను. వారు నాకొక మెమొరాండంకూడా సమర్పించారు. ఈ చట్టాన్ని జనవరి 31 న తేదీనాటికి రద్దుచేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా సత్యాగ్రహం జరుపుతామని తెలిపించారు.

"చట్టాలను చేయటంగాని రద్దు చేయటం కాని ఇంత సూక్ష్మంగా జరగదు. ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు ఆమోదంపై ఈ చట్టం చేయబడింది. పవిత్రమైన శాసనసభ గదుల్లో సృష్టింపబడిన దీనిని వీధులోకి హక్కుమార్చరాదు. ఈ అందోళనను 'సత్యాగ్రహం' అనటం తప్పు. వారి వాదంలో 'సత్యం' ఏది? 'సత్యం' చట్టంలో ఉన్నది.

"పన్నులను ఎవరూ అభిలషించరు. అయితే మన రాష్ట్రసుస్థిరం మనం చెల్లించకుంటాం. అది సమాజానికి, భావితరాలవారికి మనం చెల్లించుకోవలసిన బుణంలాంటిది. మనం ప్రణాళికలు కావాలనుకుంటే వాటికి అవసరమైన డబ్బు యిచ్చుకోవటం మనవిధి.

"మన ప్రణాళికలో 2/3 వ వంతుపెట్టుబడిని భారతప్రభుత్వం భరిస్తున్నది. మిగతా 1/3 వ వంతును మనం సమకూర్చి పెట్టవలసి ఉన్నది. అలా చేయకపోతే మన ప్రణాళిక దెబ్బతింటుంది.

'అమ్మగారపన్ను, మోటారు పన్నువంటి పన్నులను సవరించటం, క్రమబద్ధం చేయటం జరుగుతున్నప్పటికీ మనరాష్ట్రంలో 30 ఏళ్ళనుంచీ భూమిశిస్తు పెంచక మరింపు జరగలేదు. పెంచక మరింపు సూత్రాలు ప్రతిపరికన్నా దానిని నేడు 400 శాతమరిస్తాగా పెంచటం సమర్థనీయం. అయితే ఒకదపు మరింపుపరుస్తుంవల్ల సగటు పెరుగుదల 58 శాతం మాత్రమే. అన్నిచోట్లా ఒకే కనీస ధరగా ఎకరానికి 50 వ. పైచదును విధించాం. ఇవివరలో మీరు 2 అణాలు చెల్లిస్తే ఇప్పుడు దానికి నాలుగురెట్లు చెల్లించాలి. అయితే అది ఏడాదికి 8 అణాలుమాత్రమే ఏడాదికొకసారి ఈ కాస్త మొత్తం చెల్లించటానికి ఎవరికీ కష్టమనిపిస్తుంది?

"అంజరుభూమిశిస్తు విషయంలో ఇతర రాష్ట్రాలన్నిటికన్నా మనరాష్ట్రంలో ఎక్కువ భూములను పంచిపెట్టాం. చైనాదాడి తదనంతరం జవాన్లకోసం తాత్కాలికంగా ఆంక్ష విధింపబడింది. మనం వారిని ఇంత తొందరగా మరిచిపోకద్దు."

గ్రామోద్యోగులకు రెండేళ్ళ క్రితమే జీతాలు పెంచామని, ఎస్. జి. ఓలు, ఉపాధ్యాయులకు జీతాలు పెంచేషయాన్ని రాష్ట్రప్రభుత్వమంత్రి పరిశీలిస్తున్నారని, అందువల్ల వీరు అయిన తీర్మానాల ఫలితాలను వేచి చూడాలని, ప్రతిదానికి సత్యాగ్రహాలు, ప్రదర్శనలు చేయటంవల్ల ఫలితమేమీ ఉండదని ముఖ్యమంత్రి తమలేఖలో తెల్పారు.

బరువు చింతా
బక్కపలచగా
నీరుగా
వుంటారుంది
లిమికాల్

బక్క పలచని, పీలైన రూపం-తగినంత బక్క పలచగా నుండుటకు, మురతలేకుండా పరిపోవు నట్టి పేసనైన ఆకారంగల దుస్తులతో పొగడుగా నుండుటకు, కావలెను. బక్క పలచగా వనుట సులభం-ఇంక శ్రమకరమైన వ్యాయామంగాని లేక వ్యాయామంగాని అక్కర్లేదు లిమికాల్ వాడితే చాలు.

సేవించుట సులభం-లిమికాల్ తాళాహారం, మూడు ఆకలిపుట్టించేరుచులలోగండు-ఆరటి, పానకపుదినను (చాకొలెట్) నారింజ, లిమికాల్ వల్ల మాత్రమే మీరు వేగంగా తగ్గిపోగలరు, లేదా రోజు విడిచి రోజు క్రమేణా లిమికాల్ మరియు తక్కువ కష్టకరమైన ఆహారం తో విదంగా మార్పువల్ల తగ్గిపోగలరు.

లిమికాల్ పూర్తిగా మీ ఆకలిని తీర్చును—ఇంక ఆహారం కొద్ది కొద్దిగా భుజించ వక్కర్లేదు! లిమికాల్ యందు మీ ఆకలిని అణచే పౌషధం లేదు. లిమికాల్ సేవించునపుడు మీరు మామూలు దినకృత్యాలను చేసుకోవచ్చును.

లిమికాల్ వాడి చూచిన శోధనలు ఒక వారంలో రాదాపు 3 నుంచి 6 పౌనుడు వరకూ బరువు తగ్గుదలను నిరూపించినవి.

మీరు చేయవలసిందల్లా ఇంతే; ఒక గ్లాసుడు నీటిలో 4 పెద్దచెంచాల లిమికాల్ వేసి, బాగా కలిపి త్రాగండి! ఇది సంపూర్ణ ఆహారం. మామూలు ఆహారంతో సమానం.

ఇప్పుడు బరువుతక్కువయగు కొత్త 1.6 కిలోగ్రాముల డబ్బాలోకూడ లభించుచున్నది ఒక వారానికి సరిపోవును.

వీరా డాక్టరుకూడా లిమికాల్ వాడమని సలహా నిచ్చును.

లిమికాల్

ప్రిపరింగ్ ఈజ్ సింపుల్: ఆనే ఉదక చిల్లు పిచ్చికం కోసం వ్రాయండి: వరదాపు మెడికల్స్, పోస్టు బాక్సు నం. 1688, బొంబాయి-1.

విలువ వర: 225 గ్రాముల డబ్బా రు. 6.56 న.పై. 1.6 కిలోగ్రాముల డబ్బా రు. 33.50 న.పై. కేవలం బాక్సు మరియు స్టాంపు పన్నులు అవసరం.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Acting Editor: P. SriRamulu. Phone: Madras 22244 & 21747. Hyderabad: 42703.